



# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 10 - మే - 2026

4 పేజీలు





# రాయలసీమలో జనసేన బలోపేతం లక్ష్యం

### మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ :

### స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్ట్రైక్ రేట్ సాధించాలిః ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతిటౌన్,మే 09,మనం న్యూస్:**స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల పిఓసిలు, ముఖ్యనాయకులతో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, డిలిమిటేషన్ కమిటీ సభ్యులైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ లు శనివారం ఓ ప్రైవేట్ హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాల్టీలు, నగర పంచాయితీల్లో జరుగుతున్న వార్డులు, డివిజన్ ల డిలిమిటేషన్ పై చర్చించారు. జనసేన బలంగా ఉండే వార్డులు, డివిజన్ లు గుర్తించాలని వాటిలో ఎమైనా మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే వాటి వివరాలను కమిటికి అందించాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ తెలిపారు. డిలిమిటేషన్ పై పూర్తి వివరాలను ఆయా ప్రాంత నాయకులు 13వ తేది లోపు కమిటీకి పంపాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన వెలువడిన నాడే జనసేన పోటీ చేసే స్థానాలను ప్రకటించేలా అధిష్టానం నిర్ణయం తీసుకుందని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలపై నివేదిక సమర్పణకు ఇచ్చిన సమయం తక్కువుగా ఉందని పొడిగింపు విషయం జనసేన అధ్యక్షులైన పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం అర్బన్ ప్రాంతాలపైన మాత్రమే కసరత్తు చేస్తున్నామని త్వరలో నియోజకవర్గాల వారీగా మండలాల్లో పర్యటించి ఎంపిటీసి, జెడ్ పి టీసి స్థానాల్లో జనసేన ఎక్కడ బలంగా ఉంది, ఎవరు పోటీ చేయాలనే అంశాలతో నివేదిక సిద్ధం చేసి అధిష్టానానికి అందిస్తామని బాలినేని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఎన్డీఏ కూటమిలో ఏ పార్టీ ఏఏ స్థానాల్లో పోటీ చేయాలి, ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షుల భేటిలో తేలుతుందని ఆయన తెలిపారు. ఆదివారం అనంతపురంలో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. రాయలసీమలో జనసేన పార్టీని బలోపేతం చేయడం తమ లక్ష్యమని ఆయన తెలిపారు. జనసేన పార్టీలో గ్రూపులు వీడి అందురూ ఐక్యంగా ఉంటేనే కూటమి ఎమ్మెల్యేలు పార్టీ నాయకులకు విలువ ఇస్తారని ఆయన చెప్పారు. కాగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన సాధించిన వందశాతం స్ట్రయిక్ రేట్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించేందుకు ఈ సమావేశం తొలిమెట్టుకావాలన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఐక్యంగా అందురూ పని చేస్తే జనసేన చరిత్రను స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరగరాస్తుందని ఆయన చెప్పారు. డిలిమిటేషన్ లో భాగంగా కొత్త వార్డులు, డివిజన్ లలో జనసేన పార్టీ ఖచ్చితంగా గెలిచే స్థానాలను గుర్తించడంతోపాటు సరైన అభ్యర్థులను సూచిస్తే బాగుంటుందని ఆయన నాయకులను కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనతో నడిచిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చారని ఆయన తెలిపారు. కావున పార్టీ కోసం కష్టపడే వారికి పవన్ కళ్యాణ్ న్యాయం చేస్తారన్న భరోసా కలిగిందని ఆయన చెప్పారు. భోజన విరామం తరువాత ఉమ్మడి కడప జిల్లా పిఓసిలు,



ముఖ్యనేతలతో కమిటీ సభ్యులు భేటి అయ్యారు. ఈ భేటిలో నియోజకవర్గాల వారీగా జనసేన బలంగా ఉన్న డివిజన్స్, వార్డులపై పిఓసీలు కమిటీ దృష్టికి తీసుకురాగా రాతపూర్వకంగా ఇవ్వాలని కమిటీ సభ్యులు సూచించారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లాపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాల్టీల్లో జనసేన బలాబలాలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, డిలిమిటేషన్ పై పూర్తి స్థాయిలో వివరాలు ఈనెల 13వ తేది లోపు అందించాలని కమిటీ సభ్యులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కడప జిల్లా కో ఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్, రాందాస్ చౌదరి, రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు ఘనంగా శ్రీవారి సారె సమర్పణ



**తిరుపతి,మే 09, మనం న్యూస్:**తిరుపతిలోని శ్రీ తాతయ్య గుంట గంగమ్మకు తిరుమల శ్రీవారి తరఫున శ్రీవారి సారెను శనివారం సాయంత్రం ఘనంగా సమర్పించారు. సంప్రదాయబద్ధంగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కళాబృందాల ప్రదర్శనల నడుమ ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. టీటీడీ తిరుమల ఆలయం పోటు ఏఈవో గుండ్లూరు మునిరత్నం శ్రీ గోవింద రాజస్వామి ఆలయం నుండి శ్రీవారి సారెను ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్‌కు అందజేశారు. మే 5న చాటింపుతో ప్రారంభమైన శ్రీ గంగమ్మ జాతర మే 13 వరకు వైభవంగా కొనసాగనుంది. తిరుపతి గ్రామదేవతగా పూజలందుకునే శ్రీ గంగమ్మ తల్లిని తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సోదరిగా భావించే ఆనవాయితీ ఉంది. ఈ సందర్భంగా ప్రతి ఏడాది శ్రీవారి ఆలయం నుండి గంగమ్మ తల్లికి సారె సమర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది.ఇందులో భాగంగా తిరుమల శ్రీవారి ఆలయం నుండి అర్చకులు, అధికారులు సారెను శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి తీసుకువచ్చి, అక్కడ శ్రీ పుండరీకవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య శోభాయాత్రగా శ్రీ గంగమ్మ ఆలయానికి సారెను తీసుకెళ్లి ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మీ, జానకీ దేవి, గోవిందరాజస్వామి ఆలయం ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, బొక్కసం ఇంఛార్జి గురురాజ స్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, పలువురు అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

**తిరుమల, మే 09, మనం న్యూస్:** ఆగస్టు నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి దర్శన కోటా విడుదల శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

టిటిడి వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

# తిరుమలలో భారీవర్షం

### గంటపాటు కురిసిన వర్షానికి భక్తుల ఇబ్బందులు




**తిరుమల, మే 09,మనం న్యూస్:** తిరుమలలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉరుములతో కోరిన వర్షం పడడంతో భక్తులు ఎక్కడకక్కడే నిలబడిపోయారు. శ్రీవారి ఆలయం, దర్శన క్యూ లైన్ లు, అతిథి గృహాల వద్ద భక్తులు ఇబ్బంది పడ్డారు. పడిన వర్షానికి వాహనాలు కూడా కదలలేని పరిస్థితి నెలకొంది. గత వారం రోజులుగా తిరుమల కొండపై రోజు వర్షం కురుస్తుండడం తో చల్లటి వాతావరణం నెలకొంది. ఎండ వేడి నుంచి శ్రీవారి భక్తులు ఉపశమనం పొందుతున్నారు. స్థానికులు నివాసం ఉండే బాలాజీ నగర్ లో కూడా వర్షపు నీరు రోడ్లపై పెద్ద ఎత్తున పారాటంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ట్రాఫిక్ నియంత్రణ కూడా రాంభగీచా ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తింది.

# 10వ ఫెయిల్ ఐన విద్యార్థులకు రేమిడియల్ తరగతులు నిర్వహిస్తున్నాము

-ఎం ఇ ఒ బాబ్జి



**పాకాల, మే 9,మనం న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఉన్నత పాఠశాలల్లో 10 వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కొరకు రేమీడియల్ తరగతులు నిర్వహిస్తున్నామని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరంలో మండలంలో 55 మంది ఫెయిల్ అయ్యారు. శనివారం ఆయన పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న రేమీడియల్ తరగతులను పరిశీలించారు.వారి కోసం ప్రతి రోజు పాఠశాలల్లో రేమీడియల్ క్లాసస్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రతి రోజు తరగతులకు పంపాలని కోరారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అదనపు తరగతులను పర్యవేక్షించాలని అన్నారు.ఉపాధ్యాయులు ఖచ్చితంగా తరగతులకు అందరూ విద్యార్థులు హాజరు అయ్యేటట్లు చూడాలన్నారు. విద్యార్థులు రాకపోతే వారికి ఫోన్ చేసి మాట్లాడి రప్పించాలని అన్నారు.ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారో వారిని ఆన్లైన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు

### తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు.

### పలు శాఖల సమన్వయంతో రెండు బృందాలుగా విస్తృత తనిఖీలు.

### 110 షాపుల పరిశీలన, అనుమానితులు మరియు గుర్తింపు లేని వాహనాలపై అరా.

### లైసెన్సులు, వర్కర్ల వివరాలు, నిషేధిత వస్తువులపై ప్రత్యేక దృష్టి.

### తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణలో భాగంగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన మరియు ప్రతిజ్ఞ.

**తిరుమల,మే 09,మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మరియు చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ,వారి ఆదేశాల మేరకు పాపవినాశనం ప్రాంతంలో



ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

తిరుమల పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా, సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల



వేలిముద్రలను పరిశీలించారు. షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తీసుకురావరాదని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.దఈ సందర్భంగా స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని అధికారులు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 నెంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక యువత, వర్కర్ల చేత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు పూర్తి సహకారం అందించారు.

# పేకాట రాయుళ్ళు జరజాగ్రత్త..... మాదకద్రవ్యాలకుదూరంగా ఉండండి:!

### చెడు మార్గాన్ని వదిలి--మంచి మార్గంలో నడవండి:!

### పూతలపట్టు సీఐ గోపి



**పూతలపట్టు మే 9 మనం న్యూస్** :పేకాట రాయుళ్ల జర జాగ్రత్త మాదకద్రవ్యాలకు దూరంగా ఉండిచెడు మార్గాన్ని వదిలి పెట్టి మంచి మార్గంలో నడవాలని యువతకు పూతలపట్టు సీఐ గోపి సూచించారు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి,డి ,ఎస్, పి, వెంకటనారాయణ ఆదేశాలమేరకు పూతలపట్టు మండలంలో "పల్లెనిద్ర" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు "ధైర్యం స్పర్శ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి పూతలపట్టు మండలం గొడుగు చింత దళితవాడలో "పల్లెనిద్ర" కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సిఐ గోపి మాట్లాడుతూ మహిళలు చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలపై గ్రామస్తులకు క్షుణ్ణంగా వివరించారు ముఖ్యంగా యువకులు పాన్ మసాలా మాదకద్రగాలు పేకాట మత్తు పానీయాలు చెడు మార్గాన్ని వదిలిపెట్టి మంచి మార్గంలో నడవాలని ఆయన గ్రామస్తులకు సూచించారు ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులకు ఆయన పలు సూచనలు చేశారు రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనం నడిపే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు ఆకతాయి యువకులు అల్లరి చేసిన చెడు మార్గంలో ప్రయాణించిన తల్లిదండ్రుల మాటలు లెక్కచేయకుండా నడిచే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చును అన్నారు సైబర్ నేరాలు మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు ఆన్లైన్ మోసాలు ఓటిపి చోరీలు సైబర్ నేరాల నుంచి ఎలా రక్షణ పొందాలో పూతలపట్టు పోలీస్ స్టేషన్ నందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు మోసం మోసాలు జరిగిన 19 30 హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయవచ్చు అనిఅన్నారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో గొడుగు చింత దళిత ప్రజలు దాము ,సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ ,మునికృష్ణ, అగ్రహారం అర్జున, రాణా ప్రతాప్, బాలయ్య ,మునికృష్ణ, బూసిపల్లి దాము, పాల్గొన్నారు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు కరెంటు సౌకర్యం కల్పించాలని గోవింద నామాలతో నిరసన

**తిరుపతి మే9మనం న్యూస్:** కోరమీనుగుంట జి దేముడు కాలనీ గిరిజన కుటుంబాలకు విద్యుత్ మీటర్ల మంజూరు చేయాలని గోవింద నామాలతో నిరసన తెలియజేసిన గిరిజనులు.శనివారం ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన దీక్ష ఆరవ రోజు సందర్భంగా గోవింద నామాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ ఎస్పీడీసీఎల్ సిఎండి , ఎస్ ఈ,లు గిరిజన కుటుంబాలు ఆరు రోజులుగా బ్రతుకు జీవనం పోగొట్టుకొని విద్యుత్ మీటర్ల కోసం శాంతియుతంగా నిరసన దీక్ష చేపడుతున్న కరెంటు సౌకర్యం కల్పించకుండా పేదల పట్ల నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ప్రతిరోజు అబద్దాల మాటలతో పేదల ఎక్కడ నివాసం ఉన్నా వారందరికీ



పట్టాలు మంజూరు చేసి, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని మాయమాటలు చెబుతున్నారు తప్ప ఆచరణ పెట్టడం లేదని వాపోయారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గిరిజనలు ఎక్కడ నివాసం ఉన్నా వారికి అత్యవసరమైన విద్యుత్ , త్రాగునీరు సౌకర్యం కల్పించాలని ఉన్న తిరుపతి సీఎండీ , ఎస్ ఈకి పేదల నివాసమున్న కుటుంబాలకి విద్యుత్ మీటర్లు మంజూరు చేయరు కానీ, పెద్దపెద్ద పెట్టుబడిదారులు ప్రభుత్వ భూములలో బంగ్లాలు, అపార్ట్మెంట్లో నిర్మించుకుంటే వారికి మాత్రం ఎలాంటి అనుమతులు లేకనే వారి దగ్గర నుంచి ముడుపులు తీసుకొని విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తున్నారు తప్ప, పేదల జీవితాలను మాత్రం పట్టించుకునే పరిస్థితి లేదని దుయ్యబట్టారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని నిరసన దీక్ష చేస్తున్న గిరిజన కుటుంబాలకు విద్యుత్ మీటర్ల కల్పించాలని, లేని ఎడల పెద్ద ఎత్తున పోరాటాల కొనసాగించి సిఎండి,ఎస్ ఈని పోరాటాల ద్వారా సాగనంపతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, జింక నాగరాజు, కే వై రాజా, ఎం రామకృష్ణ, విజయమ్మ, ప్రమీలమ్మ శాఖ కార్యదర్శి మునీశ్వర్, నాగరాజు, శ్రీకాంత్, సిద్ధులమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉచిత ఇసుక ఉత్తిమాటేనా?

**దళారులు దోపిడీని అరికట్టలేరా....?**
**రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య నిప్పులు!**



**తిరుపతి మే 9 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 'ఉచిత ఇసుక' విధానం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. పేదవాడి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ పాలసీ, ఆచరణలో మాత్రం సామాన్యుడి నడ్డి విరుస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇసుకను ఉచితం అని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని, ఇసుక అక్రమాలను నిరోధించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన నేడు ఒక ప్రకటనలో విమర్శించారు.

**బోర్డులకే పరిమితమైన 'ఉచితం....**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇసుక రీచ్‌ల వద్ద "ఉచిత ఇసుక" అనే బోర్డులు కేవలం ప్రదర్శనకే పరిమితమయ్యాయని ఈశ్వరయ్య ఎద్దేవా చేశారు. ఒక సామాన్యుడు ఇసుక కోసం వెళ్తే, ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు ఛార్జీల కంటే 5 నుండి 10 రెట్లు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం ఒక ట్రాక్టర్ లేదా ట్రక్కు ఇసుక ధర మార్కెట్‌లో రూ. 5 వేల నుండి రూ. 10 వేల వరకు పలుకుతుండటం విస్మయానికి గురిచేస్తోందన్నారు. సీనరేజ్, లోడింగ్ మరియు రవాణా ఖర్చుల పేరుతో మధ్యవర్తులు, లారీ యజమానులు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

**బ్లాక్ మార్కెట్ దందా..**
**నిమ్మకు నీరెత్తిన యంత్రాంగం...**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ క్షేత్రస్థాయిలో ఇసుక మాఫియా విచ్చలవిడిగా సాగుతోందని సిపిఐ నేత ఆవేదన వ్యక్తం చేశారు. "విచ్చలవిడిగా ఇసుక అమ్మబడును" అనే బోర్డులు బహిరంగంగా కనిపిస్తున్నప్పటికీ, సామాన్య ప్రజలు అధికారికంగా బుక్ చేసుకుందామని వెళ్తే మాత్రం "స్టాక్ లేదు" లేదా "సర్వర్ సమస్య" అనే సాకులు చెబుతున్నారని విమర్శించారు. అధికారుల పర్యవేక్షణ లోపం మరియు రాజకీయ జోక్యం వల్లే ఈ అక్రమాలు బహిరంగ రహస్యంగా మారాయని ఆయన దుయ్యబట్టారు.

**కుదేలవుతున్న భవన నిర్మాణ రంగం.....**

ఇసుక కొరత మరియు మితిమీరిన ధరల ప్రభావం నేరుగా భవన నిర్మాణ రంగంపై పడుతోందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. అధిక ధరలు భరించలేక సామాన్యులు తమ ఇళ్ల నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేస్తున్నారని, దీనివల్ల వేలాది మంది మేస్త్రీలు, కూలీలు పనులు లేక రోడ్డున పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇసుకపై వచ్చే భారీ ఆదాయాన్ని వదులుకున్నప్పటికీ, ఆ ప్రయోజనం నేరుగా లబ్ధిదారులకు చేరకపోవడం విచారకరమన్నారు.

**సిపిఐ డిమాండ్లు:**

కఠిన పర్యవేక్షణ:కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, రీచ్‌ల వద్ద అక్రమాలను అరికట్టేందుకు కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.పారదర్శక బుకింగ్: దళారుల ప్రమేయం లేకుండా టెక్నాలజీని ఉపయోగించి పారదర్శకమైన ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి.

రవాణా నియంత్రణ: రవాణా ఖర్చులను ప్రభుత్వం క్రమబద్ధీకరించి, అదనపు వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.పేదలకు భరోసా: సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారం కాకుండా నిర్ణీత ధరకే ఇసుకను అందించినప్పుడే 'ఉచిత ఇసుక' పథకానికి అర్థం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఇసుక మాఫియాను కట్టడి చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది.

# అవకాశాలను అందిపుచ్చుకొని ఎదగాలి

**అన్నా రామచంద్ర యాదవ్ పిలుపు**
**పదవ తరగతి, ఇంటర్ మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన యాదవ విద్యార్థులకు అభినందన సభ**





**చిత్తూరు మే 9 మనం న్యూస్:** యాదవ విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఎదగాలని అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు అన్నా రామచంద్రయాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం చిత్తూరు నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో యాదవ ఉద్యోగుల సంఘం ( వైఈఎస్ ) అధ్యక్షులు విక్రమన్ యాదవ్ అధ్యక్షతన 2025 - 26 వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన యాదవ విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షులు అన్నా రామచంద్రయాదవ్, ఆయన కుమార్తె, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అన్నా అనితయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రామచంద్రయాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గానికి చెందిన యాదవ కుల విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, ప్రతిభ గల విద్యార్థులకు యాదవ ఉద్యోగ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. యాదవ కులస్తులు ఇంజనీరింగ్ లాంటి విద్యలు కాకుండా, చిన్నపాటి ఉద్యోగాలతో సరిపెట్టుకోకుండా అత్యున్నతమైన కలెక్టర్లు, డాక్టర్లు, ముఖ్యమంత్రి, గవర్నరు, రాష్ట్రపతి స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమన్న విషయాన్ని ప్రతి విద్యార్థి గ్రహించాలన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ క్రమంలోనే ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు చిత్తూరు నగరానికి చెందిన కవితా సురేష్ రూ 20 వేలు, జిల్లా విశ్రాంత విద్యాశాఖాధికారి కొల్లా చిట్టిబాబు రూ 10 వేలు, స్థానిక ప్రముఖ న్యాయవాది, టిడిపి నేత అశోక్ ఆనంద్ యాదవ్ రూ 5 వేలు చొప్పున పారితోషకాన్ని ప్రకటించి అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నా కుప్పస్వామియాదవ్, కోశాధికారి శంకర్ యాదవ్, గౌరవాధ్యక్షులు యన్ వెంకటేసులు యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు బంగారమ్మ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ గిరిబాబుయాదవ్, జీడి నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు జోగి గురుమూర్తి యాదవ్, పలమనేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం భాస్కర్ యాదవ్, నగరి నియోజకవర్గ అధ్యక్షులు జోగి గురుమూర్తి యాదవ్, యాదవ సాధికార సమితి జిల్లా నేత శ్రీధర్ యాదవ్, జిల్లా యాదవ సంఘం ముఖ్య నేతలు నవీన్ యాదవ్, టిడిపి బీసీ విభాగం నేత వెంకటేష్ యాదవ్ తో పాటు, పెద్ద ఎత్తున యాదవ ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేట బెరైటీస్ యూనియన్ నేతపై పోలీసు వేధింపులు మానుకోండి



**మనం న్యూస్:** ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ యూనియన్ (సిఐటియు) నేత ఆర్. వెంకటేష్ పై పోలీసు వేధింపులు మానుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. జయచంద్ర, టి సుబ్రహ్మణ్యం, రైల్వే కోడూరు కార్యదర్శి చంద్రశేఖర్ లు ఏఎస్పి రవి మనోహరాచారి కి విజ్ఞప్తి చేశారు.శనివారం నాటి ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎఎస్పీ రవి మనోహరాచారిని సిఐటియు నేతల బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీతో నేతలు మాట్లాడుతూ ఏపీఎండిసి మంగంపేట బెరైటీస్ పరిశ్రమ పరిరక్షణ కొరకు, కార్మికులను పర్మినెంట్ చేయటంపై సిఐటియు నేత వెంకటేష్ రాజీ లేకుండా గట్టిగా పోరాడుతున్నారని, ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు పరిశ్రమలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. వెంకటేష్ జోక్యాన్ని, సిఐటియు పోరాటాలను సహించలేని స్థానిక అధికార పార్టీ నేతలు కొందరు పెద్దల సహకారంతో పోలీసుల పై వత్తిడి తెచ్చి తమ నాయకుడు వెంకటేష్ పై పోలీసులు ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారని ఏఎస్పీకి వివరించారు. ఏపీఎండిసికి అనుబంధంగా పలువురు జీవనోపాధి పొందుతున్నారని, రైల్వే కోడూరు ఆర్థిక వ్యవస్థ ఏపిఎండిసి పరిరక్షణకు లింకై ఉందని ప్రస్తుత విధానాల ఫలితంగా ఏపిఎండిసి లోని నిల్వలు వేగంగా అయిపోయే పరిస్థితి ఉందని, ఇదే కొనసాగితే దీనిని నమ్ముకుని జీవిస్తున్న వేలాది కుటుంబాలు తీవ్ర సంక్షోభంలోకి పోతాయని ఏఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. పరిశ్రమ మనుగడ రైల్వే కోడూరు భవిష్యత్తుకు ముడిపడి ఉన్నదని వివరించారు. ఈ సమస్యపై సిఐటియు ఆధ్వర్యంలో మిల్లు యజమానులతో కలిసి కార్మికులు, కార్మిక సంఘాలు పోరాడుతున్నాయని... సమస్య పరిష్కారానికి తోడ్పడకుండా అధికార పార్టీ నేతలు ఉద్యమాల్లో చురుగ్గా ఉన్న నేతలను పోలీస్ స్టేషన్ లకు పిలిపించి ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని, సంబంధం లేకపోయినప్పటికీ ... ఎప్పుడో జరిగిన కొన్ని ఘటనలను వాటికి కారకులుగా నేతలను చూపుతూ వారి కుటుంబాలను భయభ్రాంతులు కావడానికి పోలీసులు కారకులవుతున్నారని, అధికార పార్టీ నాయకులు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్న అసాంఘిక శక్తులకు పోలీసు శాఖ నుంచి ఎటువంటి సహకారం అందించవద్దని, నిజాయితీ గలిగిన కార్మిక సంఘాల నేతల పట్ల అకారణంగా వేధింపులకు పాల్పడవద్దని కందారపు మురళి ఎఎస్పీ రవి మనోహరాచారికి సూచించారు. ఏఎస్పి రవి మనోహరాచారి మాట్లాడుతూ సమస్యను ఎస్పీ సుబ్బరాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తోడ్పడుతామని, అక్రమ కేసులు, తప్పుడు వ్యవహారాలను తాము సహించబోమని కఠినంగా వ్యవహరిస్తామని సిఐటియు నేతలకు హామీ ఇచ్చారు.

# ఆపరేషన్ వజ్రపహార్ నాఖాబందీ కార్యక్రమం



**- తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు.**
**- పలు శాఖల సమన్వయంతో రెండు బృందాలుగా విస్తృత తనిఖీలు.**
**- 110 షాపుల పరిశీలన, అనుమానితులు మరియు గుర్తింపు లేని వాహనాలపై అరా.**
**- లైసెన్సులు, వర్కర్ల వివరాలు, నిషేధిత వస్తువులపై ప్రత్యేక దృష్టి.**
**- తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణలో భాగంగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన మరియు ప్రతిజ్ఞ.**

**తిరుపతి :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఐపీఎస్.,వారి ఆదేశాల మేరకు, రాజశ్రీ తిరుమల అదనపు ఎస్పీ గారి సూచనలతో, తిరుమల డి.ఎస్.పి గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా, సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల వేలిముద్రలను పరిశీలించారు. షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తీసుకురావరాదని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని అధికారులు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 నెంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక యువత, వర్కర్ల చేత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు పూర్తి సహకారం అందించారు.

## వరసిద్ధిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు







**పూతలపట్టు కానిపాకం మే 9 మనం న్యూస్ :** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్, ఈ ,ఎన్ ,సి ,బాలు నాయక్ స్వామివారిని దర్శించుకున్నారు, శ్రీ వరసిద్ధివినాయక స్వామినిస్వామిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయం సహకార శాఖ డిప్యూటీ సెక్రటరీ డి.హరిత ఐ,ఏ, ఎస్, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వినాయక స్వామివారిని దర్శించుకున్న శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్కొట్టేసాయి ప్రసాద్ ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జస్టిస్ కిరణ్మయి మండవ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్, ఈ కార్యక్రమంలో సూపరింటెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల -చిత్తూరు రైల్వే మార్గంలో హసన్ పురం రైల్వే గేట్ తాత్కాలికంగా మూసివేత

**పాకాల, మే 9,మనం న్యూస్** :పాకాల -చిత్తూరు రైల్వే మార్గంలోని పూతలపట్టు -పాకాల రైల్వే స్టేషన్ ల మధ్య రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 4 అయిన హసన్ పురం రైల్వే గేట్ ను ఈ నెల 12వ తేదీ నుండి ఈ నెల 21వ తేదీ వరకు మూసి వేస్తున్నట్లు రైల్వే ఇంజనీరింగ్ అధికారి మధుసూదనయ్య ఒక ప్రకటన లో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా రైల్వే గేట్ ను తాత్కాలికంగా మూ సివేస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు.

## ఆమెను గుండు పంచాయతీ సింగిరీ గుంటలోకన్నుల పండుగలా విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవం.




**చౌడేపల్లి మే 9 మనం న్యూస్ :** మండలంలోని సింగిరిగుంటలో విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే గ్రామస్తులు భక్తుల సమక్షంలో వేద పండితులు సిద్ధి బుద్ధి వినాయక స్వాములకు కల్యాణాన్ని శాస్త్ర సంబంధితంగా నిర్వహించారు ఉదయం నుంచి ఆలయంలో పలు హోమాధి కార్యక్రమాలతో సింగిరి గుంట దద్దరిల్లింది చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు ఇతర ప్రదేశాల నుంచి అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో భక్తజనసంద్రమైంది మేళ తాళాలు మంత్రోచ్చారణ మధ్య శ్రీ విజయ వినాయక స్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు గ్రామస్తులు భక్తాదులచే ప్రాకారోత్సవం ధ్వజస్తంభ పూజ గణపతి హోమం ఒంటి కార్యక్రమాలు నిర్వహించారు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు భోజన వసతి కల్పించారు ఈ కార్యక్రమంలో సింగిరిగుంట గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## నేడు వరసిద్ధి వినాయక స్వామి ని దర్శించుకోనున్న భారతదేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

**పూతలపట్టు కాణిపాకం మే 9 మనం న్యూస్** : శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని ఆదివారం భారత దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్వామివారిని దర్శించుకుంటారని ఆలయ ఈవో పెంచల కిషోర్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఉదయం తొమ్మిది గంటలకు కాళహస్తి దేవాలయం సందర్శించుకుని అనంతరం 11 గంటల 30 నిమిషాలకు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుంటారని ఆయన తెలిపారు మధ్యాహ్నం కాణిపాకం నందు భోజనానంతరం 2.15గంటల నిమిషాలకు తిరుపతి రేణిగుంట ఎయిర్పోర్ట్ చేరుకుంటారని ఆయన తెలిపారు

## శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు



**తిరుపతి రూరల్, మే 9 మనం న్యూస్** :తిరుపతి తిరుమల రెండు రోజుల పర్యటన నిమిత్తం విచ్చేసిన భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు శనివారం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. "కుటుంబ ఓటర్లందరికీ ఇది ఒక కొత్త దినం. విజయవంతమైన ఎన్నికల నిర్వహణకు ఇది నూతన ఆరంభంగా భావిస్తున్నాను. ప్రతి ఓటరు ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వామి కావాలి," అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, టిటిడి సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతర నిర్వహణ ఖర్చుకు గాను 5 లక్షల రూపాయల విరాళం



**తిరుపతి మే 9 మనం న్యూస్** : తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా జాతర నిర్వహణ ఖర్చులకు గాను శాప్ చైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, ఈవో జయ కుమార్ లకు ఆ సంస్థ ప్రతినిధి అవినాష్ మరియు ముని సాయి ఆధ్వర్యంలో 5లక్షల రూపాయలు అందజేశారు . శనివారం తిరుపతి నగరంలో జరుగుతున్న గంగ జాతర ఏర్పాట్లను చూసి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తీర్థప్రసాదాలను అందుకుని అమ్మవారి కండవాలను కప్పారు . అనంతరం అమ్మవారి జాతర మహోత్సవం ఏర్పాట్లను తిరుపతి నగరంలో పని తోటలో ఏర్పడ్డ సేవా కార్యక్రమాలు అలాగే చలో పందులు విద్యుత్ దీపారాలంకరణలు ఆలయం వద్ద భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు అన్ని ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం జాతర ఖర్చులకు ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందించాలని తెలిపారు .. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న బాబు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వజ్రప్రహార్ నాఖాబందీ కార్యక్రమం

- తిరుమల పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ తనిఖీలు.
- పలు శాఖల సమన్వయంతో రెండు బృందాలుగా విస్తృత తనిఖీలు.
- 110 షాపుల పరిశీలన, అనుమానితులు మరియు గుర్తింపు లేని వాహనాలపై అరా.
- లైసెన్సులు, వర్కర్ల వివరాలు, నిషేధిత వస్తువులపై ప్రత్యేక దృష్టి.
- తిరుమలలో భక్తుల భద్రత, పవిత్రత పరిరక్షణలో భాగంగా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన మరియు ప్రతిజ్ఞ.





**తిరుపతి :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మరియు చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి శ్రీ మురళీకృష్ణ, ఐపీఎస్.,వారి ఆదేశాల మేరకు, రాజశ్రీ తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో, తిరుమల డి.ఎస్.పి గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పాపవినాశనం ప్రాంతంలో ప్రత్యేక నాఖాబందీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్, టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్, రెవెన్యూ, ఎక్సైజ్, హెల్త్ తదితర శాఖలకు చెందిన సుమారు 52 మంది సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి పాపవినాశనం ప్రాంతంలోని షాపులు, వాహనాలు, సిబ్బంది వివరాలు, లైసెన్సులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మొత్తం 110 షాపులను పరిశీలించగా, సరైన గుర్తింపు కార్డులు లేని 6 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 7 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న 21 షాపులను గుర్తించారు. అదేవిధంగా 24 మంది అనుమానితుల వేలిముద్రలను పరిశీలించారు. షాపులు టీటీడీ, ఫారెస్ట్ శాఖల కేటాయింపుల ప్రకారమే నిర్వహిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వర్కర్ల వివరాలను ధృవీకరించారు. గంజాయి, మద్యం, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు వంటి నిషేధిత వస్తువులను వినియోగించరాదని, తీసుకురావరాదని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులకు అపరిచితులకు షాపులు బాడుగకు ఇవ్వకూడదని, సరైన గుర్తింపు లేకుండా పనుల్లో నియమించకూడదని అధికారులు సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 1972 నెంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా స్థానిక యువత, వర్కర్ల చేత డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు పూర్తి సహకారం అందించారు.

# గోవింద దీక్ష వెల్ఫేర్ జేఏసీ ప్రమాణ స్వీకారోత్సవం

అధ్యక్షులుగా శ్రీ ప్రబోధానంద పార్థసారథి

ప్రధాన కార్యదర్శిగా వేలూరు జగన్నాథం

గోవింద మాల ధరించిన స్వాములకు దర్శనభాగ్యం కల్పించండి

అవకాశం ఇస్తే స్వాములకు అన్నప్రసాదాలు అందజేస్తాం

- అభయ హస్త గోవింద సేవ మండలి నాయకులు







**తిరుపతి మే 9 మనం న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలోని శ్రీవారి భక్తులు గోవింద మాల ధరించిన స్వాములు ఐక్యతతోగోవింద దీక్ష వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ని ఏర్పాటు చేసుకుని నూతనంగా కమిటీలోని అందరి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శనివారం స్థానిక మంగళం బి టి ఆర్ కాలనీ లోగల ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన గోవింద దీక్ష వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ నూతనంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అధ్యక్షులుగా శ్రీ ప్రబోధానంద పార్థసారథి అలాగే ప్రధాన కార్యదర్శిగా వేలూరు జగన్నాథం అలాగే గౌరవ అధ్యక్షులుగా వి శ్రీధర్ మరియు శేషయ్యలను అలాగే కోశాధికారిగా డాక్టర్ : సందీప్ దండును , ఉపాధ్యక్షులుగా దేవతా కృష్ణమూర్తి , అలాగే షాంబోలహరి, పాకాల కృష్ణమూర్తి , వెంకటసుబ్బారెడ్డి, మల్లెల రామానుజులు , అంగర కృష్ణార్జున రావు , వి వాసుదేవ మూర్తి షాంబోలహరి లకు నియామక పత్రాలను అందజేసి వారి ద్వారా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలలోని గోవింద సేవ మరియు గోవింద మాలలు ధరించిన భక్తులు గురు స్వాములు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సుమారు రోజుకు 60 వేల మంది నుంచి లక్ష మంది వరకు తిరుపతికి వస్తూపోతూ ఉంటారని కొంతమందికి శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తున్న అధికారులు శ్రీవారి భక్తులమైన మాల ధరించిన గోవిందు స్వాములకు ప్రత్యేక దర్శనం కల్పించాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నామన్నారు. అలాగే వైకుంఠ ఏకాదశికి గోవింద మాల ధరించిన భక్తులకు వైకుంఠ ద్వార దర్శన భాగ్యం కలగజేయాలని అన్నారు. ఈ సందర్భంగా గోవింద నామ స్మరణలతో అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తి కీర్తనలను ఆలపించారు.. అలాగే ఈ కార్యక్రమంలో అభయ హస్త గోవింద సేవా మండలి సంఘం నాయకులు శ్వేతా చంద్రమౌళి, ప్రభాకర్ యోగ గురువు, బండ్ల సోమేశ్వర్ , పాల్గొని ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల సమయంలో అలిపిరి వద్ద భక్తులకు అన్నదానం చేస్తుంటామని గోవింద మాల ధరించిన స్వాములకు మాకు అవకాశం కల్పిస్తే అన్న ప్రసాదాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి సురేష్ అంజి సహాయ సహకారాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ముఖ్య అతిథులకు గురు స్వాములకు సహాయ సహకారాలు అందించిన వారికి , శ్రీవారి కీర్తనలను ఆలపించిన సత్యవతికి, 11 సంవత్సరాలుగా శ్రీవారి సేవలో భాగంగా ప్రతి శనివారం ఆలయం వద్ద అన్న ప్రసాదాలను అందజేస్తున్న జగన్నాథం మిత్రబృందం హరగోపాల్ , గోపి లకు అందరికీ స్వామివారి కండువాలతో సన్మానం చేశారు.

# వెలుగు సంస్థలో యంగ్ ఇండియా భారీ ఉచిత వైద్య శిబిరం

వైదేహి హాస్పిటల్ డాక్టర్ల బృందంచే వైద్య పరీక్షలు

ఉచితంగా మందులు పంపిణీ

**మదనపల్లి రూరల్, మే 9, మనం న్యూస్ :** మదనపల్లి పట్టణం అమ్మ చెరువు మిట్ట వద్దనున్న వెలుగు పాఠశాల ప్రాంగణంలో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగళూరు వైట్ ఫీల్డ్ లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ డాన్స్ రెడ్డిశేఖర్ , గ్రీన్ హార్ట్ సేవ సంస్థ అధ్యక్షులు కోన భాస్కర్, యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు లక్ష్మి , రాజశేఖర్ విచ్చేశారు. ఈ శిబిరంలో వైదేహి హాస్పిటల్ , బెంగుళూరు నుండి డాక్టర్ రిత్విక్ సర్జన్ , డాక్టర్ సాయి నాథ్ జనరల్ సర్జన్ , డాక్టర్ టిన్ను,డాక్టర్ గగన్ ఆర్థోపెడిక్ డాక్టర్స్ అందరు పాల్గొని గుండె, క్యాన్సర్, బి.పి , షుగర్ , కీళ్ళు , ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ఈఎన్ టి వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న దివ్యాంగులకు , వృద్ధులకు , అమ్మచెరువు మిట్ట ప్రాంతీయులకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఉచితంగా మందులను అందజేశారు. ముఖ్యంగా ఎన్.టి.ఆర్ వైద్యసేవ మరియు ఆయుష్మాన్ భారత్ పథకాల కింద అర్హులైన వారికి ఉచిత శస్త్రచికిత్సలు చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.




ఈ సేవా కార్యక్రమం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లను శాలువాతో సత్కరించి మొమెంటో ను అందజేశారు.

# మాదనపల్లె గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్

సరైన రికార్డులు లేని ద్విచక్ర వాహనాలు సీజ్



**శాంతిపురం మండలం మే 9 మనం న్యూస్ :** చిత్తూరు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుప్పం డీఎస్పీ బి.పార్థసారథి పర్యవేక్షణలో శాంతిపురం మండల పరిధిలోని మాదనపల్లె గ్రామంలో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా కుప్పం రూరల్ సీఐ జె.మల్లేష్ యాదవ్,రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ.నరేష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ధైర్యస్పర్శ, మహిళల భద్రత, ఆన్‌లైన్ బెట్టింగ్,డ్రగ్స్ వినియోగం మరియు వాటి దుష్పరిణామాలు,ఫోక్సో చట్టం మరియు ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ తనిఖీలలో భాగంగా సరైన రికార్డులు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అలాగే ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని మరియు అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లె పిఎస్ ఎస్సై పి.శ్రీకాంత్,రామకుప్పం పిఎస్ ఎస్సై బి.వెంకట మోహన్,మరియు రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.


# ఏపీ ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు

తొలి స్థానం ఎవరిదంటే..!

పాలనలో వేగం పెంచేందుకు ఫైళ్లను 24 గంటల్లో క్లియర్ చేయాలని సీఎం సూచన

ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు మొదటి ర్యాంకు

ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో మంత్రుల ర్యాంకులను ఇకపై బహిర్గతం చేయవద్దని నిర్ణయం



పాలనలో వేగం పెంచడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. కీలకమైన ఫైళ్లను 24 గంటల్లోపు పరిష్కరించాలని, అప్పుడే ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుందని స్పష్టం చేశారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగమే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్'లో అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో మంత్రులు, కార్యదర్శులు, అధికారులకు ఆయన ఈ మేరకు కీలక సూచనలు చేశారు.ప్రభుత్వ పనితీరును మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఈ-ఫైల్స్ పరిష్కార వేగం ఆధారంగా మంత్రులకు ర్యాంకులు ఇచ్చినట్లు తెలుస్తోంది. 2026 మార్చి 11 నుంచి మే 5 మధ్య కాలంలో ఫైళ్ల పరిష్కారానికి తీసుకున్న సమయాన్ని ప్రామాణికంగా తీసుకుని ఈ వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆయన సగటున కేవలం 2.49 గంటల్లోనే ఫైళ్లను పరిష్కరించడం విశేషం. ఆయన తర్వాత మంత్రి రామానాయుడు 7.37 గంటలతో రెండో స్థానంలో, టీజీ భరత్ 10.54 గంటలతో మూడో స్థానంలో ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయిప్రసాద్ పెద్ద సంఖ్యలో ఫైళ్లు వచ్చినా, సగటున 10 గంటల వ్యవధిలోనే పరిష్కరించడం పట్ల సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కొందరు మంత్రులు ఫైళ్ల పరిష్కారంలో వెనుకబడినట్లు ఈ నివేదిక వెల్లడించింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఫైళ్లను క్లియర్ చేయడానికి సగటున 13 రోజుల సమయం తీసుకుంటూ జాబితాలో చివరి స్థానంలో నిలిచారు. ఆమె కంటే ముందు మంత్రి పయ్యావుల కేశవ్ 9 రోజుల 14 గంటలతో, మంత్రి కొల్లు రవీంద్ర 6 రోజుల 7 గంటలతో చివరి మూడు స్థానాల్లో ఉన్నారు.అయితే, ఈ ర్యాంకుల ప్రకటనపై ప్రతిపక్షాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని భావించిన ముఖ్యమంత్రి, భవిష్యత్తులో మంత్రుల పనితీరుకు సంబంధించిన ర్యాంకులను బహిరంగంగా వెల్లడించవద్దని అధికారులకు సూచించినట్లు సమాచారం. పనితీరు మెరుగుపరుచుకోవడంపై అంతర్గతంగా దృష్టి సారించాలని, బహిరంగ విమర్శలకు ఆస్కారం ఇవ్వకూడదని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలిసింది.

# శ్రీకాళహస్తిలో ఘనంగా కాసరం రమేష్ జన్మదిన వేడుకలు అన్నదాన కార్యక్రమం





**శ్రీకాళహస్తి,మే 09,మనం న్యూస్:**శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలోని కుమార స్వామి తిప్ప వద్ద అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, మరియు బాలాజీ రెడ్డి హాజరై రమేష్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బాలు, ఢిల్లీ బాబు, మహేష్,కోర రాకేష్,యంపి శీను, వివేక్ గౌడ్, నవీన్, బాబు నాయుడు, బద్రి, పెంచలయ్య, మురళి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# వేడుకగా ముత్యాలమ్మ, ముత్యాలయ్య గ్రామోత్సవం



**పిచ్చాటూరు మే 9 మనం న్యూస్ :** పిచ్చాటూరు మండలం కీలపూడిలో జరుగుతున్న ముత్యాలమ్మ కొలుపు అత్యంత వైభవంగా జరుగుతోంది. ముత్యాలమ్మ కొలుపు లో రెండవ రోజైన శనివారం సాయంత్రం స్వామి, అమ్మవార్ల ను ట్రాక్టర్ పై అధిష్ఠించి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకారం చేశారు. అనంతర మంగళ వాయిద్యాలు, డప్పుల మోత లతో స్వామి, అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. కీలపూడి గ్రామ ప్రజలు కొబ్బరి కాయలు కొట్టి, మంగళ హారతులతో స్వామి, అమ్మ వార్లకు స్వాగతం పలికారు. ఆలయ ధర్మకర్త పాలు పద్మనాభం, యాదవ కుల పెద్దలు గ్రామోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం సాయంత్రం కంకణం ధరించిన దీక్షాపరుల అగ్నిగుండం ప్రవేశం ఉంటుందని ఆలయ ధర్మకర్త పద్మనాభం మందడి తెలియజేశారు.

# కాసరం రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన యువనేత సాయి




**శ్రీకాళహస్తి, మే 09, మనం న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణంలోని కాసరం రమేష్ జన్మదిన వేడుకలు టిడిపి పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన యువ నాయకులు నక్కా సాయి రమేష్‌ను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. కాసరం రమేష్ పార్టీ కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని, ఆయన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కదూరు నాగరాజు,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు.

చంద్రశేఖర్ రెడ్డి బిజెపి.

**పీలేరు మే 9 మనం న్యూస్ :** రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసిన 12 డయాలసిస్ కేంద్రాల్లో ఒకటి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయడం అభినందించదగ్గ విషయమని పీలేరు చుట్టుపక్కల గ్రామాల్లో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వేలమంది పేషెంట్లు డయాలసిస్ చికిత్స కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పీలేరులోనే డయాలసిస్ చేయించుకునే సౌకర్యం ఏర్పడడం వల్ల కిడ్నీ బాధితులకు ఎంతో సౌలభ్యంగా ఉండబోతుంది.. కూటమి ప్రభుత్వంలో బిజెపి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న సత్య కుమార్ యాదవ్ కి గతంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి డయాలసిస్ కేంద్ర ఏర్పాటు ఆవశ్యకతనుగురించి వివరించడం జరిగిందని ప్రస్తుతం రాష్ట్రంలో మంజూరు చేసిన 12 డయాలసిస్ కేంద్రాల్లో పీలేరుకు కూడా 1 కేంద్రాన్ని మంజూరు చేసినందుకు వైద్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ని పీలేరు భారతీయ జనతా పార్టీ కమిటీ అభినందిస్తోందని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

# పరిమళించిన మానవత్వం అనాథ చిన్నారులకు అండగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి..!



**శ్రీకాళహస్తి, మే09,మనం న్యూస్:** శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్గ+=చా' కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు లేని ముగ్గురు చిన్నారుల బాధ్యతను స్వీకరించి, వారికి మెరుగైన విద్యను అందిస్తానని మానవతా దృక్పథంతో హామీ ఇచ్చారు. అలాగే ఇళ్ల పట్టాల కోసం వేచి చూస్తున్న పేదలకు ఊరటనిస్తూ, రాబోయే 15 రోజుల్లో పట్టాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల కష్టాలను తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే మన ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయికర్



**శ్రీకాళహస్తి, మే 09,మనం న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని నర్సాపూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయికర్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ మహేష్ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు ఆలయంలో రాహు-కేతు పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్లను అంతరాలయంలో దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు.

# అంతరిక్ష రంగంలో భారత్ సంచలనం



స్కైరూట్ ఏరోస్పేస్ సాధించిన ఆ అరుదైన ఘనత ఇదే!హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. తాజా ఫండింగ్ రౌండ్‌లో ఈ స్టార్టప్ ఏకంగా 60 మిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరించింది. ఈ భారీ పెట్టుబడితో కంపెనీ విలువ 1.1 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. దీంతో భారతదేశపు మొట్టమొదటి స్పేస్-టెక్ 'యూనికార్న్'గా స్కైరూట్ రికార్డు సృష్టించింది. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనల రంగంలో ఇది ఒక కీలక మలుపుగా నిలవనుంది. ఈ కొత్త నిధులతో కంపెనీ తన తయారీ, టెస్టింగ్ కేంద్రాలను మరింత విస్తరించనుంది. రాబోయే ఏళ్లలో మరిన్ని రాకెట్లను ప్రయోగించేందుకు ఈ వృద్ధి ఎంతో కీలకం. స్కైరూట్ రూపొందిస్తున్న వినూత్న రాకెట్ డిజైన్లను చూసి ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా తక్కువ ఖర్చుతో రాకెట్ ప్రయోగ సేవలను అందించడమే ఈ సంస్థ లక్ష్యం. ఈ పరిణామంతో గ్లోబల్ స్పేస్ రేస్‌లో హైదరాబాద్ ఇప్పుడు ప్రధాన కేంద్రంగా మారింది. స్కైరూట్ ఏరోస్పేస్: స్పేస్-టెక్ యూనికార్న్‌గా అద్భుత విజయం ఈ ఫండింగ్ రౌండ్‌లో ప్రపంచ స్థాయి దిగ్గజ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపారు. టెమాసెక్ వంటి సంస్థలు భారత అంతరిక్ష రంగంపై ఉన్న నమ్మకంతో భారీగా నిధులు సమకూర్చాయి. విక్రమ్ వంటి భారీ లాంచ్ వెహికల్స్ అభివృద్ధికి ఈ నిధులు తోడ్పడతాయి. అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో భారతీయ స్టార్టప్‌లు పోటీ పడగలవని ఈ పెట్టుబడులు నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, కంపెనీ దీర్ఘకాలిక వృద్ధికి ఇది ఒక భరోసాను ఇస్తుంది. 2022లో విక్రమ్-ఎస్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి స్కైరూట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారత్ తొలి ప్రైవేట్ రాకెట్ ఇదే. ఈ మిషన్ విజయంతో తమ సాంకేతిక సామర్థ్యాన్ని ఈ స్టార్టప్ నిరూపించుకుంది. అప్పటి నుండి, ఈ టీమ్ అనేక అధునాతన ఇంజిన్ టెక్నాలజీలపై పనిచేస్తోంది. వీరి విజయం మరిన్ని టెక్ కంపెనీలు ఈ రంగంలోకి వచ్చేలా స్ఫూర్తినిస్తోంది.హైదరాబాద్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌పై స్కైరూట్ ప్రభావం స్కైరూట్ సాధించిన ఈ విజయం తెలంగాణ ప్రభుత్వానికి కూడా ఒక పెద్ద గెలుపు లాంటిదే. హైదరాబాద్‌ను వరల్డ్ క్లాస్ టెక్నాలజీ హబ్‌గా మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు ఇది నిదర్శనం. ఈ యూనికార్న్ హోదాతో వందలాది మంది ఇంజనీర్లకు హై-స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయి. రాకెట్ విడిభాగాలను సరఫరా చేసే అనేక స్థానిక చిన్న పరిశ్రమలకు కూడా దీనివల్ల మేలు జరుగుతుంది. ఇది మొత్తం పరిశ్రమకు అండగా నిలిచే బలమైన సప్లై చైన్‌ను సృష్టిస్తుంది. వివరాలు వివరాలు తాజా ఫండింగ్ ₹60 మిలియన్లు ప్రస్తుత విలువ ₹1.1 బిలియన్లు ప్రధాన కార్యాలయం హైదరాబాద్ రాకెట్ సిరీస్ విక్రమ్ అంతరిక్ష ప్రమాణాలకు అనుగుణంగా స్థానిక తయారీదారులు ఇప్పుడు తమ ప్లాంట్లను అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. దీనివల్ల భారతీయ చిన్న పరిశ్రమలు గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో అడుగుపెట్టే అవకాశం దక్కుతుంది. ఖచ్చితమైన విడిభాగాలు, ప్రత్యేక మెటీరియల్స్ కోసం స్కైరూట్ ఇలాంటి భాగస్వాములపైనే ఆధారపడుతుంది. ఈ సహకారం వల్ల స్పేస్-టెక్ ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు అన్ని రంగాలకు అందుతాయి. ఇది భవిష్యత్తులో బలమైన పారిశ్రామిక పునాదికి దారితీస్తుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన అనుకూల విధానాలు ఈ విజయానికి ప్రధాన కారణం. అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ సంస్థలకు అందుబాటులోకి తీసుకురావడం గేమ్ ఛేంజర్‌గా మారింది. వంటి సంస్థల ద్వారా స్టార్టప్‌లు ఇస్రో ప్లాట్‌ఫామ్‌లను వాడుకునే వీలు కలిగింది. ఈ సంస్కరణల వల్ల కంపెనీలు తమ హార్డ్‌వేర్‌ను సులభంగా టెస్ట్ చేసి ప్రయోగించగలుగుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మధ్య ఉన్న ఈ సమన్వయం వేగవంతమైన వృద్ధికి బాటలు వేస్తోంది. కొత్త స్పేస్-టెక్ యూనికార్న్ భవిష్యత్తు ప్రాజెక్టులు ముందుచూపుతో ఆలోచిస్తున్న స్కైరూట్, త్వరలోనే విక్రమ్-1 రాకెట్‌ను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. భారీ బరువున్న ఉపగ్రహాలను కక్ష్యలోకి తీసుకెళ్లేలా దీనిని డిజైన్ చేశారు. రాకెట్ తయారీని వేగవంతం చేసేందుకు ఈ స్టార్టప్ 3డి-ప్రింటెడ్ ఇంజిన్లను కూడా పరీక్షిస్తోంది. ఈ ఆవిష్కరణల వల్ల అంతరిక్ష ప్రయోగాల ఖర్చు గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాటిలైట్ ఆపరేటర్లు స్కైరూట్‌ను ఒక నమ్మకమైన, చౌకైన భాగస్వామిగా చూస్తున్నారు. అగ్నికుల్ వంటి ఇతర భారతీయ స్పేస్ స్టార్టప్‌లు కూడా అద్భుతమైన పురోగతి సాధిస్తున్నాయి. అయితే, స్కైరూట్ సాధించిన యూనికార్న్ హోదా ఈ పరిశ్రమకు ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. కంపెనీ ఎదుగుతున్న కొద్దీ కొత్త ఆవిష్కర్తలకు ఇది స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఈ విజయం ఒక కొత్త శకానికి ఆరంభం మాత్రమే. భారత్ అంతరిక్షంలో వేస్తున్న అడుగులను ప్రపంచం ఇప్పుడు ఆసక్తిగా గమనిస్తోంది.

# ఫోన్ కొడితే చాలు మీ ఇంటి ముందుకు మినీ గ్యాస్ సిలిండర్!




కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలోనే సామాన్యుడికి గ్యాస్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఏప్రిల్ 1, 2026 నుంచి అమల్లోకి వచ్చేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ల ధరలను భారీగా పెంచాయి. ముఖ్యంగా పేదలు, విద్యార్థులు ఎక్కువగా వాడే 5 కేజీల 'ఛోటు' సిలిండర్ ధర ఈసారి గణనీయంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది.ఎందుకు పెరిగాయి ఈ ధరలు ప్రస్తుతం మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో (ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్ , ఇరాన్ మధ్య) నెలకొన్న ఉద్రిక్తతల వల్ల చమురు దిగుమతులు నిలిచిపోయాయి. హార్ముజ్ జలసంధి గుండా గ్యాస్ దిగుమతులు జరగకపోవడం వల్ల సరఫరాలో కొరత ఏర్పడింది. భారత్ దిగుమతి చేసుకునే ఎల్‌పిజిలో దాదాపు 88 శాతం ఈ మార్గం గుండానే వస్తుంది. ఈ కారణం చేతనే ధరలు పెంచాల్సి వచ్చిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.పెరిగిన ధరల వివరాలు 2026 5 కేజీల ఛోటు సిలిండర్: దీనిపై ఏకంగా రూ. 51 పెరిగింది. గతంలో ఇది సుమారు రూ. 649 ఉండగా, ఇప్పుడు రూ. 700 మార్కును చేరుకుంది.19 కేజీల కమర్షియల్ సిలిండర్: దీని ధర రూ. 195.50 నుండి రూ. 218 వరకు పెరిగింది. కోల్‌కతాలో అత్యధికంగా రూ. 218 పెరగగా, ఢిల్లీలో రూ. 195.5 పెరిగింది.ఛోటు, అప్పు, మినీ గ్యాస్.. వీటి ప్రత్యేకత ఏంటిమనం ఇంట్లో వాడే 14.2 కేజీల సిలిండర్లలా కాకుండా, ఈ 5 కేజీల సిలిండర్ల కోసం ఎలాంటి అడ్రస్ ప్రూఫ్ అవసరం లేదు. కేవలం ఒక గుర్తింపు కార్డు ఉంటే చాలు. అందుకే బ్యాచిలర్స్, వలస కార్మికులు, విద్యార్థులు వీటిని ఎక్కువగా ఇష్టపడతారు.గ్యాస్ బుకింగ్ చేసుకోవడం ఎలావివిధ కంపెనీల 5 కేజీల సిలిండర్లను ఎలా పొందాలో ఇక్కడ చూడండి..ఇండియన్ ఆయిల్ : మీకు దగ్గరలోని ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ లేదా వారి సేల్స్ పాయింట్స్ (కిరాణా స్టోర్స్, పెట్రోల్ బంకులు) వద్ద ఇది దొరుకుతుంది. అడ్రస్ ప్రూఫ్ అక్కర్లేదు, కేవలం ఐడీ కార్డు ఇస్తే చాలు.హెచ్‌పి గ్యాస్ : హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీలు, ఎంపిక చేసిన కిరాణా షాపులు , పెట్రోల్ బంకుల్లో 'అప్పు' గ్యాస్ అందుబాటులో ఉంటుంది. మొదటిసారి కొనేటప్పుడు సిలిండర్ , రెగ్యులేటర్ ధర కలిపి చెల్లించాలి, ఆ తర్వాత కేవలం గ్యాస్ రీఫిల్ ధర చెల్లిస్తే సరిపోతుంది.భారత్ గ్యాస్ : దీని కోసం మీరు ఇంటి నుంచే బుక్ చేసుకోవచ్చు. 'డయల్ ఏ భారత్ గ్యాస్ మినీ' సేవ ద్వారా టోల్ ఫ్రీ నంబర్ 1800 22 4344 కి కాల్ చేస్తే రెండు గంటల్లో ఇంటికి డెలివరీ ఇస్తారు. హైదరాబాద్‌తో సహా ప్రధాన నగరాల్లో ఈ సౌకర్యం ఉంది.ఏదేమైనా ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ కొరత ఏర్పడటంతో, సామాన్యులు త్వరగా అందుబాటులో ఉండే ఈ మినీ సిలిండర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ధరలు పెరిగినప్పటికీ, వీటి లభ్యత సులభంగా ఉండటం కొంత ఊరటనిచ్చే అంశం.

# పాత రూల్స్‌కి గుడ్ బై చెబుతున్న గూగుల్

## మీ జీ మెయిల్‌కి వింత పేర్లు పెడితే మీ అకౌంట్ క్లోజ్..



గూగుల్ తన వినియోగదారుల కోసం ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చింది. దశాబ్దాలుగా ఉన్న ఒక ప్రధాన సమస్యకు పరిష్కారం చూపుతూ.. ఇప్పుడు వినియోగదారులు తమ పాత జీమెయిల్ యూజర్‌నేమ్‌లను మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. సాధారణంగా మనం చిన్నతనంలోనో లేదా సరదాకో పెట్టుకున్న వింతైన ఈమెయిల్ అడ్రస్‌లు, వయసు పెరిగే కొద్దీ వృత్తిపరమైన అవసరాలకు ఇబ్బందిగా మారుతుంటాయి. ఈ విషయాన్ని గుర్తించిన గూగుల్, గత ఏడాది కాలంగా కసరత్తు చేసి ఈ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యంగా అమెరికాలోని వినియోగదారులకు ఇది ఇప్పటికే అందుబాటులోకి రాగా, భవిష్యత్తులో అందరికీ వర్తించే అవకాశం ఉంది.ఈ కీలక అప్‌డేట్ గురించి ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ స్వయంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. 2004లో జీమెయిల్ ప్రారంభమైనప్పుడు ఉన్న పరిస్థితులు వేరని, కానీ ఇప్పుడు మీ చిరునామా ఆ కాలానికే పరిమితం కావాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పాత కాలపు వింత పేర్లతో ఉన్న ఈమెయిల్ ఐడిలను వదిలించుకుని, కొత్తగా అందుబాటులో ఉన్న గౌరవప్రదమైన పేర్లను ఎంచుకోవాలని ఆయన సూచించారు. అయితే ఇక్కడ విశేషం ఏమిటంటే.. మీరు పేరు మార్చుకున్నప్పటికీ మీ పాత యూజర్‌నేమ్ అలాగే ఉంటుంది. మీరు పాత, కొత్త పేర్లు రెండింటినీ ఉపయోగించి మీ ఖాతాలోకి లాగిన్ అయ్యే వెసులుబాటును గూగుల్ కల్పిస్తోంది.సాంకేతికంగా ఈ మార్పు ఎలా పనిచేస్తుందనే అంశాన్ని పరిశీలిస్తే.. ఇది యూజర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీరు ఏస్త్రఘిఅశ్రీ.ఎశీఎ కు ముందు ఉండే భాగాన్ని మార్చుకున్నప్పటికీ, మీ ఖాతాలోని పాత మెయిల్‌లు, ఫోటోలు, డ్రైవ్ ఫైల్‌లు లేదా యూట్యూబ్ డేటా ఏమాత్రం ప్రభావితం కావు. అన్నీ మీ ఖాతాకే లింక్ అయి ఉంటాయి. మీ పాత ఈమెయిల్ అడ్రస్ ఆటోమేటిక్‌గా ప్రత్యామ్నాయ చిరునామాగా మారుతుంది. దీనివల్ల మీ పాత ఐడికి ఎవరైనా మెయిల్ పంపినా, అవి నేరుగా మీ కొత్త ఇన్‌బాక్స్‌కే వస్తాయి. అంటే మీరు ఎటువంటి ముఖ్యమైన సమాచారాన్ని కోల్పోయే ప్రమాదం ఉండదు.ఇరాన్ సంచలన నిర్ణయం.. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఆపిల్, ఇంటెల్ కంపెనీలకు భారీ షాక్.. ఇరాన్ సంచలన నిర్ణయం.. మైక్రోసాఫ్ట్, గూగుల్, ఆపిల్, ఇంటెల్ కంపెనీలకు భారీ షాక్..అయితే ఈ ఫీచర్‌ను ఉపయోగించుకోవడానికి గూగుల్ కొన్ని పరిమితులను కూడా విధించింది. వినియోగదారులు ప్రతి 12 నెలలకు ఒకసారి మాత్రమే తమ ఈమెయిల్ చిరునామాను మార్చుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఒక ఖాతాకు సంబంధించి మొత్తం మీద గరిష్టంగా మూడు సార్లు మాత్రమే ఈ మార్పు చేయడానికి అనుమతిస్తారు. ఒకవేళ ఎప్పుడైనా మీకు కొత్త పేరు నచ్చకపోయినా లేదా అవసరం లేదనుకున్నా, తిరిగి పాత ఈమెయిల్ చిరునామాకు మారే అవకాశం కూడా ఉంటుంది. మీరు ఎంచుకునే కొత్త పేరు ఇదివరకు ఎవరూ వాడి ఉండకూడదనే నిబంధన యధావిధిగా వర్తిస్తుంది.మీ జీమెయిల్ ఐడిని మార్చుకోవడానికి మీ ఖాతా సెట్టింగ్స్‌లోకి వెళ్లి, 'వ్యక్తిగత సమాచారం' విభాగంలో మార్పులు చేసుకోవచ్చు. అక్కడ ఈమెయిల్ ఆప్షన్‌ను ఎంచుకున్నప్పుడు మీ ఖాతా ఈ మార్పుకు అర్హత కలిగి ఉంటే, 'గూగుల్ ఖాతా ఈమెయిల్ మార్చండి' అనే ఎంపిక కనిపిస్తుంది. భద్రతా పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికి, ఈ ప్రక్రియ ప్రారంభించే ముందు మీ డేటాను బ్యాకప్ చేసుకోవాలని గూగుల్ సూచిస్తోంది. మొత్తానికి, ఈ అప్‌డేట్ లక్షలాది మంది వినియోగదారులకు తమ డిజిటల్ గుర్తింపును మరింత వృత్తిపరంగా మార్చుకోవడానికి గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది.

# హైదరాబాద్‌లో 'హైడ్రా' కొరడా.. రూ.100 కోట్ల ప్రభుత్వ భూమికి విముక్తి



హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన 'హైడ్రా' మరో భారీ ఆపరేషన్ చేపట్టింది. రాజేంద్రనగర్ మండలం శాస్త్రిపురంలో ఆటస్థలం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఐదు భవనాలను ఇవాళ కూల్చివేసింది. భారీ భద్రత నడుమ ఈ కూల్చివేత ప్రక్రియను పూర్తిచేశారు. స్వాధీనం చేసుకున్న ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.వివరాల్లోకి వెళితే... హుడా (హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) ఆమోదించిన 188 ఎకరాల లేఅవుట్‌లో 6,500 చదరపు గజాల స్థలాన్ని ఆటస్థలం కోసం కేటాయించారు. అయితే, కొందరు వ్యక్తులు ఈ భూమిని కబ్జా చేసి, నకిలీ నోటరీ పత్రాలతో ఇతరులకు ప్లాట్లుగా విక్రయించారు. ఈ స్థలంలో నిర్మాణంలో ఉన్న ఐదు +3 భవనాలతో పాటు మరో రెండు చిన్న నిర్మాణాలను కూడా హైడ్రా బృందాలు నేలమట్టం చేశాయి. అయితే, మరో రెండు భవనాల్లో కొన్ని కుటుంబాలు నివసిస్తుండటంతో మానవతా దృక్పథంతో వాటిని కూల్చివేయలేదు.చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు 2024లో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు రూ.60,000 కోట్ల విలువైన 1,045 ఎకరాల ప్రభుత్వ భూములు, జలవనరులను తిరిగి స్వాధీనం చేసుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. గతేడాది అక్టోబర్‌లో బంజారాహిల్స్‌లో రూ.750 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

# ఒరాకిల్ లేఆఫ్స్ ఒక్క రోజే 30 వేల మంది ఇంటికి! అసలు కారణం ఇదే!



ప్రపంచ ఐటీ రంగంలో మరోసారి లేఆఫ్స్ భయం మొదలైంది. ప్రముఖ టెక్ దిగ్గజం 'ఒరాకిల్' ఏకంగా 30,000 మంది ఉద్యోగులను తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇందులో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. సుమారు 12,000 మంది భారతీయ ఉద్యోగులు ఈ లేఆఫ్స్‌లో తమ ఉద్యోగాలను కోల్పోయారు. అమెరికాలోని ఆస్టిన్ ప్రధాన కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ, ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ భారీ తొలగింపులకు శ్రీకారం చుట్టింది.ఒక్క ఈమెయిల్‌తో ముగిసిన ప్రస్థానం మంగళవారం ఉదయం నిద్రలేవగానే చాలామంది ఉద్యోగులకు ఒరాకిల్ నుండి ఒక మెయిల్ వచ్చింది. "సంస్థ అవసరాల దృష్ట్యా మీ రోల్‌ను తొలగిస్తున్నాం.. ఈరోజే మీ చివరి పనిదినం" అంటూ వచ్చిన ఆ మెయిల్ చూసి ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. కనీసం ముందస్తు సమాచారం కూడా లేకుండా ఇలా సడన్‌గా తీసేయడంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఉద్యోగుల కంప్యూటర్ యాక్సెస్, ఈమెయిల్ , ఫైల్స్ వెంటనే డియాక్టివేట్ చేస్తామని కూడా సంస్థ స్పష్టం చేసింది.సెవరెన్స్ ప్యాకేజీ వివరాలుఉద్యోగం కోల్పోయిన వారికి ఇచ్చే సెవరెన్స్ ప్యాకేజీ విషయంలో ఒరాకిల్ ఇతర టెక్ కంపెనీల కంటే వెనుకబడి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి.అమెరికాలోని ఉద్యోగులకు 4 వారాల బేసిక్ శాలరీతో పాటు, పనిచేసిన ప్రతి ఏడాదికి ఒక వారం చొప్పున అదనపు జీతం ఇస్తున్నారు. ఇది గరిష్టంగా 26 వారాల వరకు ఉంటుంది.అయితే, గతంలో మెటా 16 వారాల జీతంతో పాటు 6 నెలల హెల్త్ ఇన్సూరెన్స్ ఇచ్చింది.జాక్ డోర్సీకి చెందిన బ్లాక్ సంస్థ ఏకంగా 20 వారాల జీతం , 5,000 డాలర్ల స్టైపెండ్ ఇచ్చి ఆదుకుంది. వాటితో పోలిస్తే ఒరాకిల్ ఇస్తున్న ప్యాకేజీ చాలా తక్కువని నిపుణులు అంటున్నారు.భారత్‌పై ప్రభావం , భవిష్యత్తుభారత్‌లో ఒరాకిల్‌కు పెద్ద ఎత్తున కార్యకలాపాలు ఉన్నాయి. ఇప్పుడు 12,000 మందిని తీసేయడం వల్ల ఇక్కడి ఐటీ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. అంతేకాకుండా, వచ్చే నెలలో మరో రౌండ్ లేఆఫ్స్ ఉండవచ్చని కంపెనీ హెచ్‌ఆర్ వర్గాల సమాచారం. అంటే మరికొంత మంది ఉద్యోగుల తలరాతలు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి.టెక్ రంగంలో లేఆఫ్స్ అనేవి ఇప్పుడు సర్వసాధారణం అయిపోయినప్పటికీ, ఒరాకిల్ వంటి పెద్ద సంస్థ ఇంత భారీ స్థాయిలో ఉద్యోగులను తీసేయడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఉద్యోగులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం , ఆర్థికంగా ముందే సిద్ధపడటం ఇప్పుడు చాలా అవసరం.

# ఆడి, ఫెరారీలనే వెనక్కి నెట్టి.. ప్రపంచంలో మూడో శక్తిమంతమైన బ్రాండ్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్!



భారత మోటార్ సైకిల్ తయారీ దిగ్గజం రాయల్ ఎన్‌ఫీల్డ్ అంతర్జాతీయంగా మరో అరుదైన ఘనత సాధించింది. ప్రపంచం లోనే మూడో అత్యంత శక్తిమంతమైన ఆటోమోటివ్ బ్రాండ్‌గా నిలిచి, టయోటా మరియు బీఎండబ్ల్యూ తర్వాత స్థానాన్ని కైవసం చేసుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన "ఆటోమోటివ్ ఇండస్ట్రీ 2026" నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్రమంలో ఆడి (4వ స్థానం), ఫెరారీ (7వ స్థానం) వంటి గ్లోబల్ దిగ్గజాలను రాయల్ ఎన్‌ఫీల్డ్ వెనక్కి నెట్టడం విశేషం.ఈ నివేదిక ప్రకారం రాయల్ ఎన్‌ఫీల్డ్ బ్రాండ్ స్ట్రెంగ్త్ ఇండెక్స్ (బీఎస్ఐ)లో 100కి 88.9 స్కోర్‌తో పాటు "ఏఏఏ" రేటింగ్ పొందింది. అంతేగాక కంపెనీ బ్రాండ్ విలువ గత ఏడాదితో పోలిస్తే 30 శాతం పెరిగి 1.2 బిలియన్ డాలర్లకు చేరినట్టు నివేదిక పేర్కొంది. ఒకప్పుడు కేవలం రెట్రో బైక్‌ల తయారీదారుగా గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో తన ప్రభావాన్ని చాటుతోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.రాయల్ ఎన్‌ఫీల్డ్ అంతర్జాతీయంగా వేగంగా విస్తరించడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ, 3,200కు పైగా రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తోంది. దీనికి తోడు ఏడు అంతర్జాతీయ సీకేడీ (సీకేడీ) అసెంబ్లీ ప్లాంట్లను ఏర్పాటు చేసి కీలక మార్కెట్లలో తన ఉనికిని బలోపేతం చేసుకుంది. యూరప్, దక్షిణ అమెరికా, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా వంటి ప్రాంతాల్లో తమ ఉత్పత్తులకు బలమైన డిమాండ్ ఉందని కంపెనీ తెలిపింది.క్లాసిక్ స్టైలింగ్‌తో కూడిన సరళమైన ఇంజినీరింగ్ అనే తన కోర్ ఐడెంటిటీకి కట్టుబడి ఉండటమే రాయల్ ఎన్‌ఫీల్డ్ విజయం వెనుక ఉన్న మరో ముఖ్య కారణం. హంటర్ 350, సూపర్ మీటియోర్ 650 వంటి మోడళ్లు ప్రత్యేకమైన డిజైన్, సింపుల్ రైడింగ్ అనుభూతిని కోరుకునే వారిని ఆకట్టుకుంటున్నాయి. అదే సమయంలో, ఆధునికీకరించిన హిమాలయన్ 450 అడ్వెంచర్ విభాగంలో బ్రాండ్ అప్పీల్‌ను మరింత పెంచింది.ఈ జాబితాలో రాయల్ ఎన్‌ఫీల్డ్‌తో పాటు ఇతర భారతీయ ఆటో బ్రాండ్లు కూడా సత్తా చాటాయి. టాటా మోటార్స్ ఐదో స్థానంలో నిలవగా, మహీంద్రా 25వ, మారుతీ సుజుకి 34వ స్థానంలో ఉన్నాయి. ఇది భారత ఆటోమోటివ్ పరిశ్రమ ఎదుగుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.

# ఇరాన్ యుద్ధానికి ముగింపు పలకనున్న ట్రంప్

## డెడ్ లైన్ ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు!



ప్రపంచ దేశాలను వణికిస్తున్న ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగియనుందా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా వ్యాఖ్యలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం వల్ల మధ్యప్రాచ్యంలో తీవ్ర అస్థిరత ఏర్పడింది. అయితే వైట్ హౌస్ వేదికగా ట్రంప్ చేసిన ప్రకటన ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.రెండు వారాల్లో సైన్యం వెనక్కిఇరాన్‌లో అమెరికా సైనిక కార్యకలాపాలు కేవలం కొన్ని వారాల్లోనే ముగియవచ్చని ట్రంప్ సూచించారు. "మేము చాలా త్వరగా ఇరాన్ నుండి బయటకు వస్తున్నాం.. బహుశా రెండు లేదా మూడు వారాల్లో ఇది జరగవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌తో ఎలాంటి అధికారిక ఒప్పందం కుదరకపోయినా, తమ లక్ష్యం నెరవేరిందని భావిస్తే వెనక్కి తగ్గడానికి అమెరికా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఒప్పందం అక్కర్లేదు.. లక్ష్యమే ముఖ్యం!సాధారణంగా యుద్ధాలు ముగియాలంటే దేశాల మధ్య శాంతి ఒప్పందాలు జరుగుతాయి. కానీ ట్రంప్ శైలి భిన్నంగా ఉంది. "వారు నాతో డీల్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇరాన్ అణు సామర్థ్యం పూర్తిగా దెబ్బతిని, వారు రాతి యుగంలోకి వెళ్లారని మేము భావిస్తే.. వెంటనే మేము అక్కడి నుండి వచ్చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. అంటే చర్చల కంటే సైనికపరంగా ఇరాన్‌ను బలహీనపరచడమే అమెరికా ప్రాధాన్యతగా కనిపిస్తోంది.చమురు ధరలపై ప్రభావం ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా చమురు , గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకాయి. ముఖ్యంగా హార్ముజ్ జలసంధి మూతపడటంతో సరఫరా నిలిచిపోయింది. అమెరికా సైన్యం వెనక్కి తగ్గితే, చమురు సరఫరా పునరుద్ధరించబడి ధరలు తగ్గే అవకాశం ఉందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. "మేము బయటకు రాగానే అంతా సర్దుకుంటుంది, ధరలు పడిపోతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.కొనసాగుతున్న ఉద్రిక్తతలుఒకవైపు ట్రంప్ ఉపసంహరణ గురించి మాట్లాడుతుంటే, మరోవైపు యుద్ధం ఇంకా తీవ్రంగానే సాగుతోంది. బుధవారం కూడా టెహ్రాన్‌లో పేలుళ్లు సంభవించాయి. కువైట్ విమానాశ్రయంపై డ్రోన్ దాడి జరిగింది. అలాగే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాత్రం యుద్ధం ఇంకా ముగియలేదని, ఇరాన్ పాలనను అణచివేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెగేసి చెప్పారు.ట్రంప్ ప్రకటించిన ఈ టైమ్‌లైన్ నిజమైతే, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు , సామాన్యులకు పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. ముఖ్యంగా గ్యాస్ బుకింగ్ ధరలు, స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులు ఈ పరిణామాలపైనే ఆధారపడి ఉన్నాయి. రాబోయే రెండు వారాలు ఇరాన్ యుద్ధం విషయంలో అత్యంత కీలకం కానున్నాయి.